ఇరాన్‌పై యుద్ధమేఘాలు

• దాడికి అమెరికా సంసిద్ధం • రంగంలోకి యుద్ధవిమానాలు, విమానవాహక నౌకలు • అరేబియన్ సముద్రం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మోహరింపు • ఏ క్షణమైనా విరుచుకుపడేందుకు రెడీ

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్ పై సైనిక చర్యకు సిద్ధమయ్యారు. ఫైటర్ జెట్ విమానాలను,విమాన వాహక యుద్ధ నౌకలను మోహరించారు. ఏ క్షణమైనా విరుచుకు పడేందుకు కట్టుదిట్టమైన సిద్ధపడ్డారు. గురువారం దావోస్ వేదికగా ట్రంప్ తన బోర్డ్ ఆఫ్ పీస్ ను ప్రారంభిస్తూ, ఇది స్థిరత్వాన్ని సాధించేందుకు, ఘర్షణ ప్రభావిత ప్రాంతాలలో శాశ్వత శాంతిని నెలకొల్పే ప్రయత్నం చేసే అంతర్జాతీయ సంస్థ అని ప్రకటించిన 24 గంటలలోనే యుద్ధసన్నాహాలు మొదలయ్యాయి. మరో పక్క ఇజ్రాయెల్ పరిస్థితిని గమనిస్తూ ఉంది. ఇరాన్ లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు, ప్రదర్శనలు పెచ్చు పెరగడం, సైన్యం కాల్పులలో వేలాది మంది మరణించడం పై గతంలోనే ట్రంప్ ఇరాన్ కు బలమైన హెచ్చరిక చేశారు. నిరసన కారులపై హింసాత్మక అణచివేత నేపథ్యంలో ఒత్తిడి పెంచేందుకు అమెరికా అరేబియా సముద్రం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో యుఎస్ ఎస్ అబ్రహం లింకన్, గైడెడ్ క్షిపణి వ్యవస్థలతో కూడిన విమానవాహక నౌకలు ఉంటాయని అమెరికా అధికారులు తెలిపారు. దాడికి సిద్ధంగా ఉన్న ఆయుధ శ్రేణి లో యుద్ధవిమానాలు, యుద్ధనౌకలతో పాటు జలాంతర్గాములు ఉన్నాయి. ప్రస్తుతానికి అవి హిందూ మహాసముద్రం, దక్షిణచైనా సముద్రంలో మోహరింపబడి ఉన్నాయి. ట్రంప్ ఊ అంటే, పశ్చిమాసియా ప్రాంతం వైపు దుసుకువెళ్లే పరిస్థితి ఉంది. ఇజ్రాయెల్ పై ఇరాన్ డ్రోన్, క్షిపణిదాడులను ఎదుర్కొనేందుకు 2024 ఏప్రిల్ లో మోహరించిన అదే స్క్వాడ్రన్ కు చెందిన ఎఫ్ 15ఇ స్ట్రైక్ ఈగిల్ ఫైటర్ జెట్ లు ఇప్పటికే పశ్చిమాసియాలో సిద్ధంగా ఉన్నాయి. అదే సమయంలో పేరు ప్రకటించని స్థావరంలో విమానం ల్యాండింగ్ అవుతున్నట్లు యుఎస్ సెంట్రల్ కమాండ్ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో పోస్ట్ చేసింది. యుద్ధ సన్నాహాలు ఎంత విస్తృతంగా ఉన్నాయంటే, యుద్ధవిమానాలకు ఆకాశంలోనే ఇంధనం అందించే కెసి 135 వైమానిక రీ ఫ్యూయల్లను సన్నద్ధం చేశారని అమెరికా మీడియా పేర్కొంది. ఇజ్రాయెల్, ఖతార్ వంటి అమెరికా మిత్రదేశాల సాయంతో క్షిపణి నిరోధక వ్యవస్థలు తహోద్, పేట్రియాట్ లను పశ్చిమాసియా ఇంతటా మోహరించి ఉన్నట్లు అమెరికా పత్రికలు వార్తలు చెబుతున్నాయి.

కేరళలో మార్పునకు నాంది

• తిరువనంతపురంలో బిజెపి విజయమే ఇందుకు నిదర్శనం • గుజరాత్‌లోనూ తొలుత ఒకే ఒక్క నగరంలో విజయం సాధించాం • ఆ తరువాత ప్రభుత్వాన్నే ఏర్పాటు చేశాం • ఇప్పుడు కేరళలోనూ ఇదే జరగబోతోంది • శబరిమల బంగారం చోరీపై విచారణ జరిపిస్తా.. ఇది మోడీ హామీ: ప్రధాని

తిరువనంతపురం: కేరళలో మార్పు చోటుచేసుకుంటుందని, ప్రజలకు బిజెపిపై నమ్మకం ఉందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బిజెపి తరఫున తిరువనంతపురంలో శుక్రవారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రాజకీయ మార్పునకు వీలుందని తెలిపారు. తిరువనంతపురంలో నాలుగు దశాబ్దాల వామపక్ష పాలన అంతం అయింది. బిజెపిపై ప్రజలకు ఏర్పడుతున్న విశ్వాసానికి ఇది నిదర్శనం అని చెప్పారు. గుజరాత్‌లోనూ తొలుత ఒకే ఒక్క నగరంలో విజయం సాధించామని, ఆ ప్రభుత్వాన్నే ఏర్పాటు చేశామని చెప్పారు. బిజెపి గెలుపు మామూలు విషయం కాదు. కేరళను ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌ల అవినీతి వలయాల , రంగుల రాట్నాల బారి నుంచి విముక్తం చేయాలనే కృత నిశ్చయానికి తొలి గెలుపు అని విశ్లేషించారు.

చిన్నారి చేతిలో మోడీ చిత్రం.. ప్రధాని పిలుపు

శుక్రవారం తిరువనంతపురంలో ఓ చిన్నారి మోడీ చిత్రాన్ని గీసి తనకు కన్పించేలా నిలబడినప్పుడు ప్రధాని స్పందించారు. ఈ బాలుడి వద్ద ఉన్న ఫోటోను తన రక్షణ సిబ్బందికి చెప్పి తెప్పించుకున్నారు. దీని వెనుక పేరు, అడ్రసు రాయమని, తరువాత మాట్లాడుతానని చెప్పారు. తాను ఎక్కడికి అయినా వెళ్లినప్పుడు ప్రజలు తన పట్ల చూసే అభిమానం గురించి ప్రస్తావించారు. ప్రత్యేకించి పిల్లలు, యువత తమ స్పందనను ఈ విధంగా చిత్రాలతో కనబరుస్తారు. వీటిని తాను స్వీకరిస్తాను. అయితే తరువాత దీనిపై కొందరు వెంటనే వ్యంగ్యాత్మక విమర్శలతో రీల్స్ చేస్తారు.

'డబుల్ ఇంజిన్' సర్కారుతోనే తమిళనాడు అభివృద్ధి

మధురాంతకం : తమిళనాడులోని డిఎంకె ప్రభుత్వం సిఎంసి ప్రభుత్వం(కరప్షన్, మాఫియా, క్రైమ్ ప్రోత్సాహక ప్రభుత్వం అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శించారు. స్టాలిన్ నాయకత్వపు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయి విమర్శలతో శుక్రవారం ఆయన అ సెంబ్లీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఇక్కడి ప్రభుత్వం పలు అక్రమాలతో అవినీతిలో కూరుకుపోయిందని పేర్కొంటూ , సిఎంసిగా పిలిచారు. ద్రవిడ పార్టీ హయాంలో అక్రమాలకు అంతులేకుండా పోయిందని ఎన్‌డిఎ తరఫున జరిగిన సభలో పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఏడాదిలో తమిళనాడుకు రావడం, సభలో ప్రసంగించడం మోడీకి ఇది తొలిసారి అయింది. డిఎంకె అంటేనే సిఎంసి అయిందని , ఈ ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు తమిళ ప్రజలు సంకల్పించాల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇక్కడి ఎన్‌డిఎలో అన్నాడిఎంకె, ఎఎంఎంకె, పిఎంకె (అంబుమణి వర్గం) భాగస్వాములుగా ఉన్నాయి. ప్రధాని సభలో అన్నాడిఎంకె నాయకులు ఎడప్పడి కె పళనిస్వామి, అమ్మా మక్కల్ మున్నేట్ర కజగం (ఎఎంఎంకె) నేత టిటివి దినకరన్, పిఎంకె నేత డాక్టర్ అంబుమణి రాందాస్ ఇతరులలు పాల్గొన్నారు. మన మంతా భక్తుల ఆకాంక్షలు వారి హక్కుల కోసం తపిస్తామని, అయితే ఇక్కడి అధికార పార్టీ ఆలోచనలు స్వార్థపూరితం అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తిరుప్పరసకుందనరం స్వామి మురుగన్ ఆలయంలో కార్తీక దీపోత్సవ వివాదాన్ని ప్రస్తావించారు. డిఎంకెకు ప్రజాస్వామ్యం అంటే పట్టదు, జవాబుదారి కుదరదు. ఈ పార్టీ కేవలం ఒక్క కుటుంబం కోసమే పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. తమిళనాడుకు డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే మేలు జరుగుతుందని తెలిపారు.

బిజెపి రెండింజన్ల తంత్రం నడవదు: స్టాలిన్

చెన్నై : బిజెపి ప్రభుత్వ డబుల్ ఇంజిన్ వ్యవహారం తమిళనాడులో పనిచేయదని ముఖ్యమంత్రి, డిఎంకె అధినేత ఎంకె స్టాలిన్ స్పష్టం చేశారు. ప్రధాని మోడీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వ పాలన వ్యాఖ్యలపై స్టాలిన్ ఎదురుదాడికి దిగారు. మధురాంతకంలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు సముచితంగా లేవని స్టాలిన్ తెలిపారు. బిజెపితోనే రాష్ట్రాలు బాగుంటాయనే వాదన సరికాదని, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ లేదని, అయితే ఈ రాష్ట్రాలలో పనితీరు బాగా ఉందని , దీనికి ప్రధాని ఏం జవాబు చెపుతారని నిలదీశారు. ప్రధాని చెప్పే డబుల్ ఇంజిన్ ఇక్కడ ప్రవేశించదు. పనిచేయదని స్టాలిన్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ కీలక భేటీకి థరూర్ డుమ్మా

మోడీ కార్యక్రమం కోసం కేరళలోనే బస

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శశి థరూర్ ఢిల్లీలో శుక్రవారం కాంగ్రెస్ అధిష్టానం ఏర్పాటు చేసిన సమావేశానికి గైర్హాజరయ్యారు. కేరళలో రా నున్న అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ సన్నాహాలపై చర్చించేందుకు అ ధినాయకత్వం ఈ సమావేశం ఏర్పాటు చేసింది. కానీ శశిథరూ ర్ కేరళలోనే ఉండిపోయా రు. రాహుల్ గాంధీ తనకు త గిన గౌరవం ఇవ్వడం లేదనే సా కుతో ఆయన ఈ సమావేశానికిగైర్హాజరయ్యారని ప్రచారం జరిగింది. అయితే, ప్రధాని మోదీ కార్యక్రమానికి హాజరయ్యేందు కు వీలుగా కేరళలో ఉండడానికి తనను అనుమతించాల్సిందిగా శశిథరూర్ పార్టీ హైకమాండ్ ను కోరినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ప్రధాని తన పార్లమె ంటు నియోజకవర్గం అయిన తి రువనంత పురంలో రోడ్ షో, ర్యాలీ నిర్వహిస్తున్నందువల్ల, దానికి తాను హాజరు కావాలని భావిస్తున్నట్లు థరూర్ తెలిపినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నా యి. పార్టీలో తన సహకారం వ ద్దన్న భావనకు ఈ సంఘటన అద్దం పడుతోందని థరూర్ సన్నిహితుల వద్ద వాపోయినట్లు ఆ వర్గాలు చెప్పాయి.

నేతాజీ త్యాగం, సంకల్పం యువతకు ఆదర్శం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

మన తెలంగాణ/హైదరాబాద్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో అగ్రగణ్య నాయకుడని, ఆయన త్యాగం, సంకల్పం, దేశ భక్తి ప్రతి భారతీయుడికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. నేతాజీ 129 జయంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని శుక్రవారం రాంచందర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో రాం చందర్ రావు ప్రసంగిస్తూ నే తాజీ సుభాష్ చంద్రబోస్ దేశ యువతను సంఘటితం చేసి, ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా స్వాతంత్ర్య సాధనకు సైనిక మార్గంలో పోరాటానికి నాయకత్వం వహించిన వ్యక్తి అని కొనియాడారు. భారత స్వా తంత్ర్య సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నేతాజీ జయంతి సందర్భంగా హృదయపూర్వక శ్రద్ధాంజలి, వందనాలు అర్పిస్తున్నానని అన్నారు. నేతా జీ ధైర్యం, దేశభక్తికి శాశ్వత చిహ్నమని రాంచందర్ రావు తెలిపారు.

కథువాలోఎన్ కౌంటర్

జేషే టెర్రరిస్ట్ హతం

జమ్మూ: జమ్మూకశ్మీర్ లోని కథువా జిల్లాలో శుక్రవారం నాడు జరిగిన ఎన్ కౌంటర్ లో జైష్ ఏమొహమ్మద్ సంస్థకు చెందిన పాక్ టెర్రరిస్ట్ ను భద్రతాదళాలు హతమార్చాయని పోలీసులు తెలిపారు. బిల్లావర్ జనరల్ ప్రాంతంలో భద్రతదళాలు, జమ్మూకశ్మీర్ పోలీసుల ఉమ్మడి ఆపరేషన్ లో ఆ ఉగ్రవాదిని కాల్చి చంపినట్లు జమ్మూ రేంజ్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ భీమ్ సేన్ టుట్టి తెలిపారు. మరణించిన జైషే టెర్రరిస్ట్ ను ఉస్మాన్ గా గుర్తించారు. ఉధంపూర్ కథువా బెల్ట్ లో రెండేళ్లుగా జేషే మొహమ్మద్ తరుపున చురుగ్గా పనిచేస్తున్న ఉస్మాన్, తరచు సరిహద్దు దాడి చొరబడుతూ తప్పించుకు తిరుగుతున్నాడని ఆయన తెలిపారు. ఉస్మాన్ గతంలోనూ ఓ ఎన్ కౌంటర్ సందర్భంగా తప్పించుకున్నాడు. జనవరి 7, 13 తేదీలలో వరుసగా, కహోగ్ , మజోట్ అడవులలో వరుస ఎన్ కౌంటర్లు జరిపినట్లు అధికారులు తెలిపారు.

విచారణాధికారులపై ఆరోపణలు బాధ్యతారాహిత్యం

హరీశ్‌రావు వ్యాఖ్యలు ఖండించిన పోలీస్ అధికారుల సంఘం

మన తెలంగాణ/హైదరాబాద్ : విచారణ అధికారులపై మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు బాధ్యరాహిత్యమని వాటిని పూర్తిగా ఖండిస్తున్నామని రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు వై గోపిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ధన,మాన,ప్రాణాల రక్షణ కోసం పోలీస్ శాఖ అధికారులు అహోరాత్రులు విధులు నిర్వహిస్తూ, అవసరమైతే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్నారన్నారు. అటువంటి చట్టబద్ధ సంస్థపై మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమైనవి, నిరాధారమైనవి, దురుద్దేశపూరితమైనవి, చట్ట విరుద్ధమైనవన్నారు. ఈ వ్యాఖ్యలు పోలీస్ శాఖ ప్రతిష్ఠను దిగజార్చే ఉద్దేశంతో, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని చెప్పారు. కేసుల దర్యాప్తు సందర్భంలో సాక్ష్యాధారాలను సేకరించడానికి, సేకరించినవాటిని పునఃసమీక్షించుకోవడానికి, అవసరమైతే ఎవరినైనా, ఎప్పుడైనా విచారణకు పిలిచే సంపూర్ణ చట్టబద్ధ అధికారం దర్యాప్తు అధికారికి ఉంటుందని స్పష్టం చేశారు. ఏ కేసులోనైనా నిజానిజాలను తుది నిర్ణయం చేసే అధికారం పూర్తిగా న్యాయస్థానాలకే ఉంటుందని తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే పోలీస్ శాఖ ప్రతిష్ఠకు కలిగిన నష్టం, న్యాయ ప్రక్రియకు కలిగిన అంతరాయం దృష్ట్యా, హరీష్ రావుపై చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

ఎపి సిఎం చంద్రబాబు పేషీ పేరుతో మోసాలు

ఇద్దరు నిందితుల అరెస్ట్

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎపి సిఎం చంద్రబాబు పేషి పేరునే వాడుకుంటూ లక్షలు దండుకుంటున్న ఉదంతం తాజాగా అనకాపల్లి జిల్లాలో వెలుగు చూసింది. డిఎస్‌సిలో ఎస్‌జిటి పోస్టు ఇప్పిస్తామని నమ్మించి ఓ మహిళ నుంచి రూ.12 లక్షలకు పైగా వసూలు చేసిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు కథనం మేరకు రోలుగుంట మండలానికి చెందిన ఓ మహిళకు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామని నిందితులు నమ్మించారు. ప్రధాన నిందితుడు ప్రకాశం జిల్లా నాయుడుపాలెం గ్రామానికి చెందిన ఎర్రగొర్ల శ్రీను కాగా, ఇతనికి విజయవాడకు చెందిన షేక్ సలీం సహకరించాడు. తనకు సిఎం చంద్రబాబు పేషిలో ఉన్నతాధికారులతో సన్నిహిత పరిచయాలు ఉన్నాయని, కచ్చితంగా ఉద్యోగం ఇప్పిస్తానని శ్రీను బాధితురాలిని మభ్యపెట్టాడు. ఇది నమ్మిన సదరు మహిళ నుంచి నిందితులు విడతల వారీగా రూ.12 లక్షలకు పైగా నగదు వసూలు చేసి మోసగించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India
బంజారా నగర్ బ్రాంచ్: 16-11-740/7, విభీత్ హాస్పిటల్ దగ్గర, బంజారా నగర్, హైదరాబాద్-500 060.
Ref No: DSNR/CR/2025-26/28 Date: 06.01.2026
డిమాండ్ నోటీసు
SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు
పైన తెలిపిన రుణగ్రహీత/హామీదారుకు తెలియజేయడమేమనగా బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించడంలో విఫలమైనారు మరియు సదరు రుణం అస్తి నిరర్థక అస్తి (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దీనరగా తెలిసిన వారి రిమునామాలకు నోటీసు జారీ చేయడమైనది అయితే అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయడమైనది.
రుణగ్రహీత / తనఖాదారు పేరు: 1) శ్రీ అనే విష్ణు 2) శ్రీ అనే గణేష్ ఇద్దరి నివాసం: ప్లాట్ నం. 30, మొదటి అంతస్తు, రోడ్ నం. 4,వెంకటరమణ నగర్ మన్సూరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500068. ప్రత్యామ్నాయ చిరునామా (ప్లాట్ నం. 68, ప్లాట్ నం. 47 రాజీవ్ స్వగృహ/ఎమరాల్డ్ పార్క్ గార్డెన్ సమీపంలో, అన్నోజిగూడ గ్రామం, పోరారం మున్సిపలిటీ పుట్టగూర్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్-501301. లోన్ ఖాతా నం. గృహ రుణం: 86437511000030 4 ఎన్‌పిఎ తేదీ: 29.12.2025. డిమాండ్ నోటీసు తేదీ. 06.01.2026
రావల్సిన బకాయి మొత్తం రూ.36,98,604/- తేది 30.11.2026 నుండి నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీతో దానిపై తదుపరి వడ్డీ మరియు అన్ని ధరలు, చార్జీలు మరియు ఖర్చు చేసిన వ్యయములు అదనము.
స్థిరాస్తి వివరణ:
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, పుట్టగూడ మండలం, పోరారం మున్సిపలిటి క్రింద అన్నోజిగూడ గ్రామంలో గల 200 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల. కు సమానమైన విస్తీర్ణం, సర్వే నం. 47 భాగము లోని ప్లాట్ నం. 68 భాగము అస్తి యావత్తు సరిహద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 68 భాగము, తూర్పు: సర్వే నం. 47 భాగము, పడమర: ప్లాట్ నం. 69.
ఒకవేళ పైన తెలిపిన వస్తీదారు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం పైన తెలిపిన బకాయి మొత్తము, భవిష్య వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించటలో విఫలమైనట్లయితే, బ్యాంకువారు SARFAESI చట్టం మరియు సదరు చట్టంలోని వర్తించు ఇతర నిబంధనల క్రింద దీనరగా అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగించుకొనెదరు ఈ నోటీసు జారీ చేయుటలో మరియు చట్టంలోని హక్కులను లేదా చట్టపర చర్యలను తీసుకొనుటలో బ్యాంక్‌వారికి ఎటువంటి దురుద్దేశ్యం లేదని, కేవలం చట్టంలోని సదుపాయములను వినియోగించుకొనుటకు మాత్రమే గా భావించవలెను.
తేది: 06.01.2026, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

GTN INDUSTRIES LIMITED
CIN No. L18101TG1962PLC054323
Regd. Office: Chitkul Village, Patancheru Mandal, Sangareddy District – 502 307, T.G.
Corp.Off: Plot No. 29, Nagarjuna Hills, Punjagutta, Hyderabad- 500 082, T.G. Ph. No(s). 040-43407777.
E-mail: sharedept@gtnindustries.com, Website: www.gtnindustries.com
NOTICE
Notice is hereby given that pursuant to Regulation 29 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 that a meeting of the Board of Directors of the Company will be held Thursday, the 12th day of Feb,2026 at Corporate Office, Plot No.29, Nagarjuna Hills, Punjagutta, Hyderabad to consider among other matters, the Un-Audited Financial results of the Company for the quarter ended 31st Dec, 2025.
For GTN Industries Limited (Sd/-)
Place: Hyderabad P. Prabhakara Rao
Date: 23.01.2026 Company Secretary

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బుల్లెట్ కలకలం

మన తెలంగాణ/హైదరాబాద్ : శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బుల్లెట్ కలకలం రేగింది. తిరుపతి నుంచి శంషాబాద్ వచ్చిన ఓ వ్యక్తి బ్యాగ్‌లో సిఐఎస్ ఎఫ్ సెక్యూరిటీ అధికారులు బుల్లెట్‌ను గుర్తించారు.

mahindra HOME FINANCE
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 (1) చూడండి) (స్థిర ఆస్తుల కోసం)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్‌లోని రూల్ 8(1)ను అనుసరించి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మహీంద్రా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపిమట ఎంఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వ్యవహరించబడును) బ్రాంచ్ కార్యాలయం: 1వ అంతస్తు, సాయిక్రుష్ణ నగర్, సనిసైడ్ హోస్పిటల్ దగ్గర, నంగారెడ్డి, తెలంగాణ 502001 మరియు ప్లాట్ నం.123, 1వ అంతస్తు, ప్యూమల్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, నుభాష్ గంజ్, జహీరాబాద్ 502220. వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు ప్రతి భాగాకు ఎదురుగా తెలిపిన తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసుల ప్రకారం ప్రతి భాగాకు ఎదురుగా తెలిపిన మొత్తాన్ని సదరు నోటీస్‌ల స్వీకరణ తేది యొక్క నోటీస్(ల) తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని సంబంధిత రుణగ్రహీత/లను కోరడమైనది. సదరు రుణగ్రహీత/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన అస్తిలను ప్రతి భాగాకు ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత/లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించదమేమనగా సదరు అస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు రుణ ఒప్పందం ప్రకారం దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అవగాహనకు ఆహ్వానిస్తున్నాము).
క్ర. సం. : 01 అగ్రిమెంట్ నం./ ఫిన్ నం.: X0AHZAH000001719202, XNHLSGD000001721368 / 1719202, 1721368 రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా: శ్రీ / శ్రీమతి మొహమ్మద్ అఫ్రోజ్, తండ్రి: మొహమ్మద్ యాసిన్ అలీ (రుణగ్రహీత), శ్రీమతి సాలేహా బేగం, భర్త: మొహమ్మద్ అఫ్రోజ్ (సహ-రుణగ్రహీత) ఇంటి నం.8-71, గడ్, కోహిర్ గ్రామం, దేవాలయం సమీపంలో, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 502210. హామీదారు పేరు & చిరునామా: శ్రీమతి సఫియా బేగం, భర్త: మొహమ్మద్ యాసిన్ (హామీదారు) ఇంటి నం.8-71, గడ్, కోహిర్ గ్రామం, దేవాలయం సమీపంలో, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ -502210. డిమాండ్ నోటీస్ తేదీ: 16-09-2025, డిమాండ్ నోటీస్ నాటికి బాకీ మొత్తం: రూ.34,93,119/- (రూపాయలు మూడు మిలియన్ తొంభై మూడు వేల ఒక వంద పంద్రొమ్మిది మాత్రమే), అస్తి స్వాధీనం తేదీ: 22-01-2026 స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం - 502210, సంగారెడ్డి జిల్లా, కోహిర్ గ్రామం మరియు మండలంలో ఉన్న, ఆర్.సి.సి.రూఫ్ తో కవర్ చేయబడి 100 చదరపు అడుగుల బిల్డ్ అప్ ఏరియాతో, 1344 చదరపు అడుగుల లేదా 149.33 చదరపు గజాలు లేదా 124.85 చదరపు మీటర్ల విస్తీర్ణం ఇంటి నం.8-71 కలిగిన అస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: నిజాం ఇల్లు, పడమర: మున్న ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సియుపిఎస్ పాఠశాల.
తేదీ: 24-01-2026, ప్రదేశం: జహీరాబాద్ సం/- అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank
ఎఆర్‌ఎం బ్రాంచ్
గ్రౌండ్ ఫ్లోర్ సత్యమ్ టవర్స్ ఆఫీస్ బ్లాక్, సైట్ నెంబర్ ఎ పార్ట్, పార్క్ వ్యూ సిటీ, సికింద్రాబాద్-500026.
ఇ-మెయిల్: cb2752@canarabank.com
ఫోన్ - 040- 27725260, 27725259
Ref No. 2752/ARMB/PN/HI IN 2025-26/SN/2 Date: 20-01-2026
స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4) (స్థిరాస్తి కొరకు)
రుణగ్రహీత(లు)/ డైరెక్టర్(లు)/హామీదారులు(లు)/ తనఖాదారు(లు): M/s Hi In కాన్సెప్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా: ఇ.నెం. 8-2-293/82/ఎ/163, ప్లాట్ నెం. 163, గ్రౌండ్ ఫ్లోర్, రోడ్ నెం. 13ఎ, జూబ్లీ హిల్స్, ఐడిఎ ఫేజ్-1, జీడిమెట్ల 90-హెచ్, షాపూర్, హైదరాబాద్-500055. శ్రీమతి అపర్ణ వల్లూరి భర్త వి. శ్రీనివాస్, ప్లాట్ నెం. 412, శారదా అపార్ట్‌మెంట్స్ 2, రోడ్ నెం. 1, రంగ రాజు లేన్, బంజారాహిల్స్, హైదరాబాద్ -500034. శ్రీ అర్వింద్ కుమార్ రఘువంశీ తండ్రి శ్రీ కరమ్ వీర్ సింగ్, నివాసం: ప్లాట్ నెం. 405, శారదా అపార్ట్‌మెంట్స్-2, ఆర్.ఆర్. లేన్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. శ్రీ శ్రీనివాస్ వల్లూరి తండ్రి వి. రామేశ్వరం, ప్లాట్ నెం. 412, శారదా అపార్ట్‌మెంట్స్ 2, రోడ్ నెం. 1, రంగ రాజు లేన్, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034. శ్రీ మణికి వెంకట సత్య సాయి సూర్య నాగభూషణం తండ్రి ఎం. ఉపేంద్ర రావు, బ్లాక్ నెం. 9, ప్లాట్ నెం. 705, రియన్ బ్రీ పార్క్, మలేషియన్ టౌన్‌షిప్, కె.పి.హెచ్.బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500085. మెస్సర్స్ హితా డిజైన్ స్టేజ్ (ప్రై) లిమిటెడ్, తరపున అర్వింద్ కుమార్